

వీర్రాజు బియ్యే పాసయ్యాడు. చాలామందిలాగే బెల్‌బాటమ్‌లు వేస్తాడు. పువ్వుల చొక్కాలు తొడుగుతాడు వెత్తి మీద జుట్టు పొడుగ్గా—ముందు చెవులు, వెనుక కాలరు కన్పించకుండా పెంచుతాడు. అది ఏ కాలమైనా కూలింగ్ గ్లాసెస్ మాత్రం తప్పకుండ పెడతాడు. పొడుగు చేతుల చొక్కా అయితే టక్ చేస్తాడు. పొట్టిచేతులదయితే మామూలుగానే వుంచుతాడు. మొత్తం మీద స్టైయిలుగానే వుంటాడని చెప్పాలి.

పాపం బియ్యే పాసయినా వుద్యోగం దొరక లేదు వీర్రాజుకి. చాలా కాలంగా యింటిదగ్గరే ఖాళీగా వుంటున్నాడు. అలాఅని అతనెప్పుడూ యింటిదగ్గరే ఖాళీగా కూర్చుంటాడని చెప్పడానికి వీల్లేదు. ప్రతీరోజూ ఉదయమే ట్రిమ్‌గా తయారై కాలేజీ పెట్టే సమయానికి, విడిచిపెట్టే సమయానికి కాలేజీ కెదురుగానున్న షోడాకొట్టు దగ్గర నిలబడి సిగరెట్ కాలుస్తూ అమ్మాయిలకు పోజులిస్తుంటాడు. మిగిలిన సమయాల్లో కాలేజీలో పని లేకపోయినా లేడీస్ వెయిటింగ్ రూము మీదుగా రెండుమూడుసార్లు పచారులు చేస్తాడు. మళ్ళీ సాయంకాలం సినిమాలు బిగిన్ చేసే సమయానికి 'కలెక్షన్ల' (అమ్మాయిల) కోసం అన్ని సినిమాహాళ్ళదగ్గరకు తిరుగుతాడు. ఇతని సంగతి తెలిసిన అమ్మాయిలు 'పాపం!' అని నిట్టూరుస్తారు

నిజంగా వీర్రాజుకి అమ్మాయిలంటే భలే పిచ్చి. వాళ్ళేది చెప్తే అది చేస్తాడు. ఇతని వీక్నెస్ కనిపెట్టిన అమ్మాయిలు వీర్రాజుచేత చిన్న చిన్న పనులు (రిక్షాలు పిలవడం, సినిమాటిక్కెట్లు ముందుగా రిజర్వు చేయడం లాంటివి) చేయించుకుంటారు. చాలామందికి బాడీగార్డుగా వుండి వారి వారి యిళ్ళదగ్గర దిగబెడుతూ వుంటాడు. వీర్రాజు తండ్రి ఏదో ఆఫీసులో పై సంపాదనలేని గుమస్తా వుద్యోగం చేస్తున్నాడు. అందువల్ల వీర్రాజు చేతిలో డబ్బులు ఎప్పుడోగాని వుండేవి కావు. సిగరెట్లకు, చిల్లర ఖర్చులకు కావలసిన డబ్బులను వాళ్ళమ్మగారు పోపుల పెట్టెలో దాచుకున్నవాటిని కాజేస్తూ వుంటాడు. వీర్రాజుకి తండ్రిలా గుమస్తా వుద్యోగం చెయ్యాలని లేదు. మంచి ఆఫీసరుద్యోగం అయితేనే చేయాలనుకుంటున్నాడు. అయినా ఉద్యోగం చేస్తుంటే తనిలా తిరగడానికి ఫ్రీడం వుండదనికూడా అతని అభిప్రాయం. అదేమిటోగాని వీర్రాజుకి ఉద్యోగం రాలేదనే బాధ లేదు. తండ్రికి ఇతనో పెద్ద సమస్య అయిపోయాడు. ఇంట్లో ఏ లోటూ రాకూడదంటాడు. దెబ్బలాడి బట్టలు కుట్టించుకుంటాడు. టాయిలెట్ సామాన్లు కొనిపించుకుంటాడు.

అనుకోకుండా ఓ రోజున వీర్రాజుకి ఇంటర్వ్యూ వచ్చింది ఎంప్లాయిమెంటునుంచి. ఇంటర్వ్యూ కాకినాడలో. అదొక గుమస్తా పోస్టు.

బట్టలమీద మరకలు పడితే ఏం చేయాలి?

రసాయనిక మరకలు :

మరకపడిన భాగాన్ని పుల్లని పెరుగులో గాని, పులిమజ్జిగలోగానీ రాత్రంతా నానబెట్టాలి. ఆ తరువాత సబ్బునీటితో పరిశుభ్రపరచాలి.

జంతు సంబంధమైన మరకలు

శుభ్రమైన చన్నీటిలో అమ్మోనియా కలిపి, దానిలో మరకలున్న బట్టలను నానబెట్టి, ఆ తరువాత పిండితే మరకలు పోతాయి.

నూనె, నెయ్యి మరకలు

పాత మరకలను తొలగించడానికి పెట్రోలు ఉపయోగించాలి. అప్పుడే పడిన నమురు మరకను తొలగించడానికి సబ్బూ, వేడినీరూ చాలు.

రంగు మరకలు :

రంగు దుస్తులపైన రంగుల మరకలు పడితే అమ్మోనియానుగానీ, సారాయినిగానీ ఉపయోగించాలి. తెల్లని గుడ్డలకు బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగిస్తే చాలు

షూ పాలిష్ మరకలు

కొబ్బరినూనెలోగానీ, టర్పెంటైన్‌లోగానీ నేసి ఉతకడంవలన షూ పాలిష్ మరకలను తొలగించవచ్చు.

సిరా మరకలు

సిరామరక పడినచోట వెంటనే నీటితో కడిగి, నిమ్మరసం వేసి రుద్ది, ఆ వెంటనే ఉప్పు వేసి రుద్దితే మరక పోతుంది.

తమలపాకుల మరకలు:

తమలపాకుల మరకలను తొలగించడానికి ముందుగా సబ్బునీటితో ఉతికి పొటాసియం పెర్మాంగనేటును ఉపయోగించి, ఆ తరువాత ఆక్సాలిక్ ఆసిడ్‌ను ఉపయోగించి సబ్బునీటితో పిండాలి.

టీ కాఫీ మరకలు :

ఒక టేబిల్ స్పూన్ బ్లీచ్ వేసిన నీటిలో 15 నిముషాలపాటు ఉండనిచ్చి పిండితే మరకలు పోతాయి.

వృక్ష సంబంధమైన మరకలు :

పాత మరక అయితే దానిమీద వాషింగ్ సోడానుగానీ, బోరాక్స్ పౌడరునుగానీ చల్లి, దానిమీద మసలుతున్న నీటిని పోయాలి. ఆ తరవాత మరక గల భాగాన్ని సబ్బుతో పిండితే మరకలు పోతాయి. ఎక్కువ మరకలతో గుడ్డ ఉంటే నీటిలో వాషింగ్ సోడానుగానీ, బోరాక్స్ పౌడరునుగానీ కలిపి, దానిలోనే బట్టను నానబెట్టి, తీసి సబ్బుతో రుద్ది ఉతికితే మరకలు పోతాయి. అప్పుడే పడ్డ మరకను తొలగించాలంటే మరుగుతున్న నీటిని మరకపై పోసి, ఎండలో కాసేపు ఉంచాలి.

అయోడిన్ మరకలు

సోడియంసల్ఫేటు ద్రావణాన్ని ఉపయోగించినా, స్పిరిట్‌లో నానబెట్టినా మరకలు త్వరగా పోతాయి.

పసుపు మరకలు :

సారాయితో మరకలను తడిపి ఎండలో ఆరవేయాలి.

గ్రీస్ మరకలు :

వేడినీరు, సబ్బుతో ఉతికితే పోతాయి.

వార్నిష్ పెయింట్ మరకలు

కిరసనాయిలులో నానబెట్టి సబ్బుతో ఉతికితే ఈ మరకలు పోతాయి.

పండ్లరసాల మరకలు:

పాత మరకలైతే బోరాక్స్ పౌడర్‌ను చన్నీటిలో కలిపి మరకమీద వేసి కాసేపుఉంచాలి. ఆ తరవాత బాగా రుద్దాలి. ఆటు తరువాత వేడి నీటిని పోయాలి. రంగు బట్టలకు పొటాసియం పెర్మాంగనేటును వాడ వచ్చును. అప్పుడే పడిన మరకలయితే వేడినీటితోనే పోయే అవకాశాలుంటాయి.

తుప్పు మరకలు :

నిమ్మరసం, ఉప్పు వాడాలి.

ఎర్ర సిరా మరకలు :

సబ్బుతో ఉతికిన తర్వాత బోరాక్స్ ద్రావణంలో ఓ 15 నిముషాలపాటు నానబెట్టాలి. పాత మరకలైతే కాస్త వెనెగార్ కూడా వాడాలి.

[illegible] మరకలు

కొబ్బరి నూనెలో నానబెట్టి సబ్బుతో ఉతికితే పోతాయి.

—పి. సుగుణ.

అందులోను టెంపరరీది వీర్రాజుకి ఆ ఇంటర్వ్యూ కెళ్ళడానికిష్టంలేదు. అదే మాట యింట్లో చెప్పాడు. తండ్రి మండిపడి కారణమడిగాడు. అది గుమస్తా పోస్టని, టెంపరరీదని చెప్పాడు. అప్పుడు తండ్రి ఎంతగానో నచ్చజెప్పాడు. నేటి టెంపరరీదే రేపటి పెర్మనెంటు వుద్యోగమని, నేటి గుమస్తాయే రేపటి ఆఫీసరని, అయినా బియ్యే పాసయ్యి ఇప్పటికే మూడేళ్ళయిందని, ఇలా ఇంకా కొంత కాలముంటే అసలు వుద్యోగమే రాదని చెప్పాడు. అయినా ఆ మాటలు వీర్రాజుకి రుచించలేదు. కాని ఈ విధంగానైనా ఓసారి కాకినాడ వెళ్ళొచ్చునని, సినిమాలు చూడొచ్చునని వెళ్ళడానికి సిద్ధపడ్డాడు.

* * *

ఇంటర్వ్యూలో వీర్రాజుని చూసి ఉలిక్కిపడ్డారు ఆ ఇంటర్వ్యూచేసే అధికారులు. చారల చొక్కా, గళ్ళప్యాంటు, కూలింగ్ గ్లాసెస్, రాగి జుట్టుతో వున్న అతన్ని చూసి దీర్ఘంగా నిట్టూర్చారు. వీర్రాజు లోపలికొచ్చిన వెంటనే అక్కడ ఖాళీగా వున్న కుర్చీలో కూర్చున్నాడు, వాళ్ళు కూర్చోమనకుండానే. వాళ్ళు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. అందులో ఒక అధికారి పేరు, వగైరాలన్నీ అడిగాడు.

పాపం! వీర్రాజు

"ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఎవరు ?" ఇంకో అధికారి అడిగాడు.

"వాక్‌పాయ్" అని తక్కున సమాధానమిచ్చాడు.

దాంతో అదిరిపోయారా అధికారులు. ఇంకా అడిగితే రాబోయే సమాధానాలను వూహించుకుని, భయపడి ఇంక వెళ్ళమన్నారు, రిజల్టు తర్వాత తెలియజేస్తామని. వీర్రాజు బయటకొచ్చాడు.

ఆరోజు కాకినాడలోనేఉండి రెండు సినిమాలు చూసి మర్నాడు ఉదయమే బయలుదేరాడు. బస్టాండులో అమలాపురం పోవడానికి డైరెక్టు బస్సుంది. అందులో వెళ్ళాలనుకున్నాడు కాని వెంటనే అదెక్కకుండా నిలబడిపోయాడు. కారణమేమిటంటే — నల్గురు అమ్మాయిలు (అంతా 'మిస్'లే) నిలబడి కబుర్లు చెప్పుకుంటున్నారక్కడ. అప్పుడప్పుడు వోరగా వీర్రాజు ఆకారాన్ని చూసి ముసి ముసి నవ్వులు నవ్వుకుంటున్నారు. దానితో వీర్రాజుకి భలే హుషారు వచ్చేసింది. అసలు వీర్రాజుకి తన అందంమీద ఎంతో నమ్మకం. ప్రతీ అమ్మాయి తనవంక చూస్తుందని, మోహిస్తుందని అనుకుంటూ వుంటాడతను. కానీ చూసిన ప్రతివారూ 'ఎవరీ జంతువు' అని చూస్తారని అతనికి తెలీదు.

పేపరు చదువుతున్నట్టు నటిస్తూ కూలింగ్ గ్లాసెస్‌లోనుంచి వాళ్ళని గమనిస్తున్నాడు. వాళ్ళ మాటల్నిబట్టి వాళ్ళూ అమలాపురమే వెళ్ళాలని, డైరెక్టు బస్సయితే చుట్టూ తిరిగి వెళుతుంది కాబట్టి బాగా లేటవుతుందని, కోటిపల్లిరేవు దాటి వెళ్ళాలని, అంతేకాకుండా వాళ్ళలో యిద్దరు ఎప్పుడూ రేవు ప్రయాణం చెయ్యలేదని, అందుకని ఇప్పుడు అంతా కలిసి కోటిపల్లి మీదనుంచి వెళ్ళాలని నిర్ణయించుకున్నారని గమనించాడు.

'ఆహా! ఏమి నా భాగ్యము' అనుకున్నాడు వీర్రాజు. వాళ్ళతో కలిసి ప్రయాణం చేయవచ్చునని ఉబలాటపడ్డాడు. అంతలో కోటిపల్లి బస్సు రానే వచ్చింది. అదెప్పుడూ రష్‌గా వుంటుంది. అది కూడా ఒకందుకు మంచిదే అయింది వీర్రాజుకు. బస్సంతా నిండిపోయిన తర్వాత ఎక్కి లేడీస్ సీట్ల దగ్గరే నిలబడి సిగరెట్ కాలుస్తూ ఆ నల్గురికి సైడ్ పోజు లిస్తున్నాడు.

కోటిపల్లి రేవులో బస్సు దిగేసరికి అప్పుడే రేవు నావ బయలుదేరి కొంత దూరం వెళ్ళిపోయింది. ఆవతలి ప్రక్కన కూడా సరిగ్గా యిప్పుడే బయలుదేరి వుంటుంది కాబట్టి రేవు నావ రావాలంటే గంట పడుతుంది ఈలోగా వెళ్ళాలనుకుంటే ప్రయివేట్ నావల్లో పోవాలి. చాలా మంది అలానే పోతున్నారు. ఆ నల్గురమ్మాయిలు



'కొంటె మొగుడు — పెంకి పెళ్ళాం'లో నూతన్‌ప్రసాద్, జయమాలిని

అక్కడే నిలబడిపోయారు ఏం చెయ్యాలో తెలియక. వాళ్ళనే గమనిస్తున్న వీర్రాజుకి ఓ ఆలోచన వచ్చింది. వెంటనే వాళ్ళదగ్గరకెళ్ళి "ఎక్స్‌క్యూజ్ మి! మీరు కూడా అమలాపురమే వెళ్ళాలను కుంటాను." అన్నాడు. రెండు చేతుల్నీ ప్యాంటు జేబుల్లో పెట్టుకుని స్టయిల్‌గా నిలబడి. ముందు వాళ్ళు విస్తుపోయారు వీర్రాజు ధైర్యానికి

"అవునండి" అంది ఓ గడుగ్గాయి.

"మీ కభ్యంతరం లేకపోతే మనమంతా కలిసి ఒక ప్రయివేట్ నావ మాట్లాడుకుని రేవు దాటేద్దాం. ఎండొస్తే అసలు వెళ్ళలేం. అయినా లేటయ్యేకొద్దీ అవతల బస్సులుండవు" అన్నాడు

ముందువాళ్ళు 'నీ పని నువ్వు చూసుకో మా గొడవెందుకు' అని అందామనుకున్నారు కాని, తర్వాత 'సరే' అన్నారు.

వెంటనే వీర్రాజు అయిదుగురికి ఒక పడవ రెండు రూపాయలకు మాట్లాడాడు. రేవు టిక్కెట్లు కూడా తనే కొన్నాడు వాళ్ళు డబ్బు లిచ్చినా తీసుకోకుండా. అంతా పడవెక్కారు.

"ఓ సెనం వుండండి బాబయ్యా! సుట్టముక్క ఎలిగించుకొత్తాను" అంటూ పడవవాడు పడవను నీళ్ళలో పాతిన గెడకి కట్టేసి వెళ్ళాడు.

ఆ నల్గురమ్మాయిలు పడవ మధ్యనున్న కమ్మీమీద కూర్చున్నారు. వీర్రాజు పడవలో నిలబడి పై అంచుమీద ఒక కాలేసి సిగరెట్ కాలుస్తున్నాడు.

ఇంతలో నల్గురైదుగురు కుర్రాళ్ళు నీళ్ళలో ఈదుకుంటూ వీళ్ళున్న పడవదగ్గరకొచ్చారు.

పాపం! వీర్రాజు

"ఓ అయిదు పైసలు నీళ్లలో ఎయ్యండి. మీకు తీసి సూపిత్తాం" అన్నాడో కుర్రాడు.

అమ్మాయిలంతా వింతగా చూసారు వాళ్ళ వంక. వీర్రాజు అయిదు పైసలు తీసి నీళ్ళలోకి దూరంగా విసిరాడు. వాళ్ళలో ఒకడు గబగబా ఈదుకుంటూపోయి అది పడినచోట మునిగి అయిదు పైసలు తీసి చూపించాడు అమ్మాయిలు ఆశ్చర్యపోయారు అది చూసి. వాళ్ళుకూడా తలో అయిదు పైసలు విసిరారు అక్కడున్న కుర్రాళ్ళు ఈదుకుంటూపోయి తీసి చూపించారు. అమ్మాయిలకు చాలా ఆనందం వేసింది. అది కనిపెట్టాడు వీర్రాజు. ఈసారి అర్ధరూపాయి తీసి యింకా దూరంగా విసిరాడు. వాళ్ళు పోటీలుపడి ఈదుకుంటూపోయారు. ఓ కుర్రాడు తీసి చూపించాడు. దాన్నికూడా వాణ్ణే తీసేసుకో మన్నాడు. అమ్మాయిలంతా వీర్రాజు వంక సాభిప్రాయంగా చూసారు. దానితో వీర్రాజుకి బాగా హుషారొచ్చేసింది. వాళ్ళనింకా సంతోషపెట్టా లనుకున్నాడు. తక్షణ ఓ ఆలోచన వచ్చింది. చేతికున్న వాచీవంక చూసాడు. అది వాటర్‌ప్రూఫ్‌ది నీళ్ళలోపడ్డా పర్వాలేదు. వెంటనే ఓ కుర్రాణ్ణి పిలిచి "ఒరేయ్! ఈ వాచీని నీళ్ళలోకి విసురుతాను తీస్తావా?" అన్నాడు అమ్మాయిలవంక ఓరకంట చూస్తూ.

తీస్తానన్నాడా కుర్రాడు. అమ్మాయిలంతా ఆశ్చర్యంగా చూసి వీర్రాజుకు దగ్గరగా వచ్చి నిలబడ్డారు మరింక ఆలోచించకుండా వీర్రాజు చేతికున్న వాచీని తీసి దూరంగా నీళ్ళలోకి విసిరాడు. అది తీసినవెంటనే ఆ కుర్రాడికి అయిదు రూపాయి లిచ్చి తన దాతృత్వాన్ని వాళ్ళముందు ప్రదర్శించా లనుకున్నాడు.

ఆ కుర్రాడు ఈదుకుంటూపోయి వాచీ పడిన చోట మునిగాడు. అలా మునిగినవాడు వెంటనే పైకి తేలలేదు. అమ్మాయిలంతా క్యూరియాసిటీతో చూస్తున్నారు. వీర్రాజుకి లోపల్లోపల భయంగానే వుంది వాడు తీస్తాడో లేదోనని.

ఆ కుర్రాడు అయిదు నిమిషాల తర్వాత పైకిలేచి దొరకలేదని రెండు చేతులు త్రిప్పి మళ్ళీ నీళ్ళలోకి మునిగాడు. అలా రెండు మూడుసార్లు మునిగి దొరకలేదని చెప్పాడు. వీర్రాజుకి ప్రాణాలు పైనే పోయాయి. అక్కడున్న కుర్రాళ్ళందరికి చెప్పాడు, ఎవరు తీస్తే వాళ్ళకి పది రూపాయ లిస్తానని. వాళ్ళంతా ఈదుకుంటూపోయి మునిగారు. లేచి దొరకలేదని చెప్పారు

వీర్రాజుకి ఏడుపు ఒక్కటే తక్కువ. ఇంతలో పడవవాడు వచ్చి ఏమిటని అడిగాడు. జరిగిందంతా వాడికి చెప్పి వాణ్ణికూడా వెతక మన్నాడు.

"ఎంతపని చేసారయ్యా. ఏదో పైసలయితే ఆ కుర్రనాయాళ్ళు తీత్తారుగాని ఇటువంటివి అల్లు తియ్యలేరు. అది నీళ్లల్లోపడివెంటనే పడిన సోటుండక కొట్టుకుపోతాది. అయినా వాచీని నీళ్లల్లోకి ఎవరైనా యిసురుతారా" అంటూ వాడు కూడా ఈదుకుంటూ పోయి రెండుసార్లు మునిగి వెదికాడు.

"ఇంక దొరకదు బాబయ్యా" అంటూ పడవెక్కి బట్టలు పిండుకుంటున్నాడు.

వీర్రాజుకి నోట్లోనుంచి మాటలు రావడం లేదు. ఆమ్మాయిలంతా అతనికేసి జాలిగా చూస్తున్నారు.

వాళ్ళని చూసిన వెంటనే "పోతేపోయిందిలే వెధవ్వాచీ, ఇంకోటి కొనుక్కోవచ్చు" అని వాళ్ళ ముందు ప్రగల్భాలు పలికాడు తనేదో గొప్పవాడినని వాళ్ళు అనుకోవాలని. కాని వీర్రాజు మనస్సులో భయం భయంగా వుంది. ఆ వాచీ తన స్వంతానిది కాదు. నిన్న ఇంటర్వ్యూకి బయలుదేరుతూ తన ఫ్రెండు నడిగి తీసుకున్నాడు, తిరిగొచ్చి ఇచ్చేస్తానని. వాడికేం చెప్పాలా అని ఆలోచిస్తూ బాధపడుతున్నాడు.

పడవ నెమ్మదిగా బయలుదేరింది అక్కడ నుంచి.

— యిక్కడ ఎవరికీ తెలియని రహస్య మొకటుంది.

వీర్రాజు నీళ్ళలోకి వాచీని విసిరిన వెంటనే ఆ కుర్రాడు ఈదుకొంటూ పోయి నీళ్ళలోకి మునిగి పైకి లేచేలోగా నీళ్ళ అడుగునవున్న వాచీని తీసి తన కాలి బొటనవ్రేలికి చుట్టుకున్నాడనిగాని, అందుకే అయిదు నిముషాలవరకు పైకి తేలలేక పోయాడని, రెండు మూడుసార్లు వెతుకుతున్నట్టు నాటకమాడాడని, పడవ కొంత దూరం పోయాక ఒడ్డుకొచ్చి ఆ వాచీని తీసుకుని ఇంటికి పోయాడనిగాని ఎవరికీ తెలీదు. ముఖ్యంగా వీర్రాజుకి.

పాపం వీర్రాజు!

సామర్థ్యాన్ని సెక్రటరీకి చూపించుకోవాలని పట్టుదల కూడా అతనిలో ప్రవేశించింది.

ఏమయినాసరే, రెండ రోజుల్లో పెండింగ్ వర్కంతా పూర్తి చేయాలని నిశ్చయించుకున్నాడు రాజారాం.

చేయదల్చుకుంటే ఎంతటి పనైనా తాను చేయగలడనీ – కానీ ఏవో కొన్ని అనివార్య పరిస్థితులవల్ల ఈమధ్య కొంచెం పనిలో అశ్రద్ధ చూపుతున్నాడనీ – సెక్రటరీ తెలుసుకునేలా చేయాలనుకున్నాడు

సాయంత్రం అయిదుగంటలకు, ఆఫీసులో అందరూ వెళ్ళిపోయినా రాజారాం మాత్రం, తన సీటులోంచి కదల్లేదు. ప్యూన్‌చేత టీ తెప్పించుకున్నాడు.

టీ తాగి, సిగరెట్టు వెలిగించుకుని – కుర్చీలో వెనక్కి జారగిలబడి కళ్ళుమూసుకున్నాడు

అంతలోనే, కుడిప్రక్కన కణతలో సన్నగా తలనెప్పి ప్రారంభమయింది. నోరంతా తడారిపోయినట్లు అనిపించసాగింది. వళ్ళంతా చెమటలు పోస్తున్నాయి. వాంతి వస్తున్నట్లు అనిపిస్తే బాత్‌రూంకి వెళ్ళివచ్చాడు.

ఆ క్షణంలోనే అతనికి గుండెపోటు ప్రారంభమయింది. సగంకాలిన సిగరెట్టును మరికాల్చలేక, యాష్‌ట్రేలో పడేశాడు. ఒళ్ళంతా చెమటలు పట్టి బట్టలు తడిసిపోతున్నాయి… తనకేదో అయిపోతున్నట్లు అనిపించింది

వెంటనే ప్యూన్‌ని పిలిచాడు.

"నాకు గుండెల్లో నెప్పిగావుంది త్వరగా నన్ను ఇంటికి తీసుకెళ్ళాలి! " ఓచేత్తో గట్టిగా గుండెను అదిమి పట్టుకుంటూ అన్నాడు

రాజారాం పరిస్థితిని గమనించిన ప్యూన్-- నిముషాలమీద ఆటోరిక్షా తీసుకొచ్చాడు. రాజారాం, ఇంటికి చేరుకునేసరికి గుండెపోటు తీవ్రమయింది. మాట్లాడేస్థితిలో కూడా లేదు.

భర్తను ఆ స్థితిలో చూసిన జానకి బావురుమంది

'వెంటనే ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చటం మంచిద'ని పక్కింటావిడ సలహా ఇచ్చింది.

అసలే నెలాఖరు రోజులు… తన దగ్గర పెట్టుమని పదిరూపాయలు కూడాలేవు.

ప్రక్కింటావిడే, ఎక్కడనుంచో పాతిక

అనుభూతి – అనుబంధం

[24వ పేజీ తరువాయి]

రూపాయలు తెచ్చి జానకి చేతిలో పెట్టింది.

ఇద్దరు ఆడపిల్లల్నీ ఇంటికి కాపలా వుంచి ఆఖరువాడ్ని సాయం తీసుకుని – అదే ఆటోరిక్షాలో ఆస్పత్రికి చేరుకుంది జానకి.

అప్పటికి రాత్రి ఏడుగంటలు దాటింది… ఎమర్జెన్సీ వార్డులో జనం పల్చగానే వున్నారు.

రాజారాంని పరీక్షించిన డాక్టర్లు వెంటనే ఇంజక్షన్లు ఇచ్చారు…భరించలేని గుండెపోటుతో మాట్లాడలేక పోతున్నాడు రాజారాం.

"ఈ గుండెపోటు ఇంకో ఇరవైరోజుల తర్వాతైనా రావలసింది! అప్పటికి భానూ వచ్చేవాడు'' – మనసులో అనుకుంటున్నట్టుగా అతికష్టంమీద – అస్పష్టంగా అన్నాడు.

> **గమనిక**
>
> వ్యక్తులపేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరుపైన లేదా కార్డుపైన ఉదహరిస్తూ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, గాంధీనగరం, విజయవాడ - 520 003 అన్న చిరునామాకి పంపండి. -సం.

"పోనీ రామానికి టెలిగ్రాం ఇవ్వమంటారా, రమ్మని ?'' – ఆందోళనగా అడిగింది జానకి.

వద్దని చేత్తోనే వారిస్తూ –

"అసలే కొత్త ఉద్యోగం…వెళ్ళి ఇంకా పదిరోజులయినా కాలేదు''– అన్నాడు.

ఆ తర్వాత అయిదు నిముషాలసేపు మృత్యువుతో పోరాడి అలసిపోయాడు రాజారాం. భర్త అలా నరకయాతన అనుభవిస్తుంటే నిస్సహాయంగా – కన్నీటి పొరల్లోంచి చూస్తూవుండి పోయింది జానకి. డాక్టర్లు తమ ప్రయత్నం తాము చేశారు.

కానీ రాజారాం బ్రతకలేదు.

జానకి ఘొల్లుమంది… ఆఖరివాడు 'నాన్నా' అంటూ తండ్రి కాళ్ళను చుట్టేసుకుని ఏడుపు ప్రారంభించాడు.

అక్కడ వాళ్ళను ఓదార్చటానికి ఎవ్వరూ లేరు. ఓవైపు ఆమెను సముదాయిస్తూ-- డాక్టర్లూ నర్సులూ ఏవో ప్రశ్నిస్తున్నారు.

అప్పటికి రాత్రి ఎనిమిది గంటలు దాటింది.

సరిగ్గా అదే సమయంలో –

భానుమూర్తి అక్కడకు వచ్చాడు. దేవుడు పంపించినట్టే వచ్చాడు.

ఎవరో అన్నట్టు – చిన్న దుఃఖాలు మనిషిని అల్లరి పెట్టి వదిలేస్తాయి. కానీ పెద్ద దుఃఖాలు మనిషిని మూగవాడ్ని చేసేస్తాయి.

ఆ విషాద దృశ్యం చూసి, మాటరాక శిలాప్రతిమలా నిలబడి పోయిన తమ్ముడ్ని కౌగిలించుకుని దీనంగా విలపించింది జానకి.

అక్కయ్య కళ్ళల్లోకి చూడలేకా, ఆమెను ఓదార్చలేకా – మేనల్లుడ్ని దగ్గరకు తీసుకున్నాడు భానుమూర్తి. అక్కడ డాక్టర్లకు ఇవ్వవలసిన వివరాలన్నీ ఇచ్చి టాక్సీలో శవాన్ని ఇంటికి తీసుకొచ్చాడు. ముఖ్యమైన వారికందరికీ టెలిగ్రాములు పంపించాడు.

జానకీ, పిల్లలూ ఏడుస్తుంటే చుట్టుప్రక్కలవాళ్ళు వచ్చి ఓదార్చారు. ఆ రాత్రి తెల్లవార్లూ బావగారి భౌతికదేహం పక్కనే కూర్చున్నాడు భానుమూర్తి.

పూనానుంచి రామం వచ్చేసరికి ఆలస్యం కావచ్చుననే కారణంవల్ల భానుమూర్తే స్వయంగా రాజారాం భౌతికదేహానికి దహన క్రియలు చేశాడు.

రెండోరోజు రాత్రికి రామం వచ్చాడు. మూడోనాటికి బంధువులంతా వచ్చారు. ఎవరొచ్చి మాత్రం ఏం చేయగలరు ?… కొందరు రావాలి కనుక వచ్చారు. మరి కొందరు జానకినీ, పిల్లల్నీ ఓదార్చటానికి వచ్చారు.

అందరి మాటా ఎలావున్నా – తాను రావటమేవిచిత్రమనిపించింది భానుమూర్తికి. వచ్చినందుకు కర్మకాండవంతా తన చేతుల మీదుగా జరిపించాడు. పన్నెండేళ్ళ తనను పెంచి పెద్దవాడ్ని చేసినందుకు ప్రతిఫలంగా బావ తలకు తాను కొరివిపెట్టాడు.

అది తన అదృష్టమనుకోవాలా ? దురదృష్టమనుకోవాలా ?…

[ఇంకా వుంది]

అనివార్య కారణాలవలన బొమ్మల భారతం పడలేదు —సం॥